క్లుప్తంగా

రైతులకు అవగాహన



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో

చెన్నూర్‌రూరల్: వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో మండలంలోని ఆస్నాద, ఎర్రగుంటపల్లి గ్రామాలలో ఏవో కె.యామిని శుక్రవారం రైతులకు పలు సూచనలు చేశారు. ఆయిల్‌పాం సాగు ప్రాముఖ్యత, సేంద్రియ వ్యవసాయ ప్రాముఖ్యత, వరిలో నాణ్యతా ప్రమాణాలపై వివరించారు. వరికోత సమయంలో హార్వెస్టర్ ఆర్‌పీఎం 18 నుంచి 19 వరకు ఉంచాలని వివరించారు. ఏఈవో సాగర్, పంచాయతీ కార్యదర్శి శ్వేత, ఆయిల్‌పాం మండల కోఆర్డినేటర్ అరుణ్, రైతులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణలో సీసీకెమెరాలు కీలకం

దండేపల్లి: నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు ఎంతో కీలకమని ఎస్సై తహసీనోద్దీన్ అన్నారు. దండేపల్లి మండలం మేదరిపేట బస్టాండ్ వద్ద, దాత లింగాల శ్రీమతితో పాటు, పలువురు వ్యాపారస్తుల సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను శుక్రవారం ప్రారంభించారు. ఎస్సై మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు ముందుకు రావాలన్నారు. మాజీ సర్పంచ్ రమేశ్, వ్యాపారస్తులు మల్లికార్జున్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పెంచిన గ్యాస్‌ధరలు తగ్గించాలి



నిరసన తెలుపుతున్న మహిళలు

చెన్నూర్: కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఎం మంచిర్యాల జిల్లా కమిటీ సభ్యులు సామల ఉమారాణి అన్నారు. స్థానిక కొటబొగుడ కాలనీలో శుక్రవారం ఖాళీ సిలిండర్లు, కట్టెల పొయ్యిలతో నిరసన తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు, నాయకురాళ్లు నాగజ్యోతి, రమాదేవి, సరిత, సత్యం, మౌనిక పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



పరామర్శిస్తున్న సీపీఎం నాయకులు

మంచిర్యాలరూరల్(హాజీపూర్): హాజీపూర్ మండలంలో నవవధువు శృతి మృతిచెందగా బాధిత కుటుంబాన్ని సీపీఎం నాయకులు శుక్రవారం పరామర్శించారు. వారు మాట్లాడుతూ వరకట్న వేధింపులు, హత్యలకు జిల్లా నిలయంగా మారుతోందని ఇలాంటి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వివాహం జరిగి నెల గడవక ముందే అదనపు వరకట్నంతో పాటు మానసిక, శారీరక వేధింపులకు బలైన శృతికి న్యాయం జరగాలంటే భర్త సాయితో పాటు అత్తామామలకు వెంటనే శిక్ష పడేలా చూడాలన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి సంకె రవి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు దాసరి రాజేశ్వరి, జిల్లా కమిటీ సభ్యుడు రంజిత్ కుమార్, రాములు పాల్గొన్నారు.

కుట్టుమిషన్‌లు వేలం

లక్సెట్టిపేట: మండల కేంద్రంలోని సబ్‌జైల్‌లో ఉన్న కుట్టుమిషన్‌లను ఈనెల 15వ తేదీ ఉదయం 11.30 గంటలకు వేలం వేయనున్నట్లు జైలర్ నగావత్ స్వామి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనే వారు నిర్ణీత ధరావత్తు రూ.525 చెల్లించాల్సి ఉంటుందన్నారు. వివరాలకు 9014847478 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

సేవా కేంద్రాల సందర్శన



దరఖాస్తులు స్వీకరిస్తున్న ఈడీ దుర్గాప్రసాద్

మంచిర్యాలరూరల్(హాజీపూర్)/ దండేపల్లి/ లక్సెట్టిపేట: నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన రాజీవ్ యువవికాసం, ఎల్‌ఆర్‌ఎస్ సేవా కేంద్రాలను శుక్రవారం ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దుర్గాప్రసాద్ సందర్శించి యువవికాసం దరఖాస్తులు స్వీకరించారు. హాజీపూర్ మండలంలో శుక్రవారం వరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల నుంచి మొత్తంగా 523 దరఖాస్తులు వచ్చాయని హాజీపూర్ ఎంపీడీవో ప్రసాద్ తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో దండేపల్లి తహసీల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో ప్రసాద్, లక్సెట్టిపేట మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, మేనేజర్ రాజశేఖర్, టీఎంసీ శంకర్‌య్య, సిబ్బంది పాల్గొన్నారు.



మంచిర్యాలఅర్బన్: పూలమాలలు వేస్తున్న విద్యార్థులు



భీమారం: ఎస్టీపీపీలో నివాళులర్పిస్తున్న ఈడీ చిరంజీవి



చెన్నూర్‌రూరల్: కిష్టంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..



భీమిని: విగ్రహాలు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

ఘనంగా జ్యోతిబా పూలే జయంతి



శ్రీరాంపూర్: పూలమాలలు వేస్తున్న జీఎం శ్రీనివాస్



కాసిపేట: 2ఇన్‌క్లైయిన్ గనిపై నివాళులర్పిస్తున్న అధికారులు, నాయకులు

జిల్లాలో జ్యోతిబా పూలే జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వివిధ కుల, రాజకీయ, ప్రజా సంఘాల నాయకులు జ్యోతిబాపూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల చైతన్యం కోసం పరితపించిన గొప్ప మేధావి అని కొనియాడారు. గులాం గిరి పుస్తకం ద్వారా కులవ్యవస్థలోని లోపాలను ఎత్తిచూపారని, సత్యశోధక్ సమాజ్‌ను స్థాపించి పీడిత వర్గాలపై జరుగుతున్న అన్యాయాన్ని ఎదిరించారని గుర్తు చేశారు. మందమర్రి ఏరియాలోని సీఈఆర్ క్లబ్ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో జీఎం దేవేందర్ హాజరై పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. కేకే ఓసీ ఆఫీస్ ఆవరణలో ఎస్వోటూజీఎం విజయ్‌ప్రసాద్ కేక్ కట్ చేసి ఉద్యోగులకు పంపిణీ చేశారు. మున్సిపల్ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో కమిషనర్ తుంగపిండి రాజలింగు నివాళులర్పించారు. ఆయా గనులపై అధికారులు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భీమిని మండలం జజ్జరవెల్లిలో పూలే దంపతుల విగ్రహాలను ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఆవిష్కరించారు. సింగరేణి కార్మికుడు యుగంధర్ సాయి శ్రీరాంపూర్ జీఎం కార్యాలయంలో జరిగిన వేడుకల్లో పూలే వేషధారణతో ఆకట్టుకున్నాడు. మంచిర్యాలలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఆయన కోరాడు.

– సాక్షి నెట్‌వర్క్



కోటపల్లి: బోరంపల్లిలో..



వేమనపల్లి: పూలమాల వేస్తున్న తహసీల్దార్ రమేశ్



మంచిర్యాలటౌన్: పండ్లు పంపిణీ చేస్తున్న సభ్యులు



బెల్లంపల్లి: శ్రద్ధాంజలి ఘటిస్తున్న నాయకులు



రామకృష్ణాపూర్‌లో..



నస్పూర్: పూలమాల వేస్తున్న నాయకులు



జన్నారంలో..



మందమర్రిరూరల్: కేక్ కట్ చేస్తున్న విజయప్రసాద్



లక్సెట్టిపేటలో..



భీమారంలో..



చెన్నూర్‌లో..



పాతమంచిర్యాల: నివాళులర్పిస్తున్న నాయకులు



పూలే వేషధారణలో యుగంధర్ సాయి

బీజేపీ 'గావ్ చలో బస్తీ చలో'

మంచిర్యాలరూరల్(హాజీపూర్): బీజేపీ గావ్ చలో.. బస్తీ చలో కార్యక్రమంలో భాగంగా హాజీపూర్ మండలం రాపల్లి, నర్సింగాపూర్ గ్రామాల్లో శుక్రవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్ పర్యటించారు. వీధుల్లో పాదయాత్రగా వెళ్లి గ్రామస్తులతో మాట్లాడారు. గ్రామాల్లోని రేషన్ దుకాణాల వద్దకు వెళ్లి పర్యవేక్షించారు. తహసీల్దార్ శ్రీనివాస్‌రావుదేశ్‌పాండేను కేంద్రం వాటా రశీదులో నమోదు చేసేలా చూడాలని సూచించారు. సొమ్ము కేంద్రానిది.. సోకు రాష్ట్రానిదిగా మారిందని పేర్కొన్నారు. ఎల్లంపల్లి ముంపు బాధితులకు నష్టపరిహారం అందించాలన్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు స్వామిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి, కిసాన్‌మోర్చ జిల్లా అధ్యక్షుడు వెంకటరమణారావు, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు అశ్విన్‌రెడ్డి, మహిళా మోర్చ అధ్యక్షురాలు విజయలలిత, కార్యకర్తలు పాల్గొన్నారు.

చెన్నూర్‌రూరల్: మండలంలోని సుద్దాల, గంగారం గ్రామాలలో బీజేపీ నాయకులు శుక్రవారం గావ్ చలో అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సుద్దాలలో సీతారామచంద్ర స్వామి, గంగారంలో శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం, అంగన్‌వాడీ కేంద్రాన్ని శుభ్రం చేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్, ఆలం బాపు, కొటారి బాపు, మోర్ల శంకర్, కొటారి వెంకటేశ్, రాజన్న, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

చెన్నూర్: మున్సిపాలిటీ పరిధిలోని బేతాళవాడలో శుక్రవారం బీజేపీ పట్టణ అధ్యక్షుడు జాడి తిరుపతి ఆధ్వర్యంలో గావ్ చలో అభియాన్ కార్యక్రమంలో



ఆలయ ఆవరణ శుభ్రం చేస్తున్న బీజేపీ నాయకులు

భాగంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. బీజేపీ నాయకులు కేవీఎం శ్రీనివాస్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివకృష్ణ, నాయకులు మానికరావు శంకర్, బొజ్జ పోచం, అడుప శ్రీనివాస్, మద్ద మధుకర్ పాల్గొన్నారు.

లక్సెట్టిపేట: మండలంలోని ఇటిక్యాలలో బస్తీ చలో కార్యక్రమాన్ని బీజేపీ నాయకులు నిర్వహించారు. కాలనీలలో నెలకొన్న సమస్యలపై ప్రజలతో మాట్లాడారు. నాయకులు హరిగోపాల్, తిరుపతి, రమేశ్, నరేశ్, గంగన్న, గురువయ్య పాల్గొన్నారు.

దండేపల్లి: మండలంలోని చింతపల్లిలో బీజేపీ ఆధ్వర్యంలో గావ్ చలో.. బస్తీ చలో కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. పార్టీ మాజీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ హాజరై కార్యకర్తలతో కలిసి గ్రామంలో పర్యటించారు.

తాండూర్: మండలంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా జరిపారు. హనుమాన్ దేవాలయంలో స్వచ్ఛభారత్ నిర్వహించారు. మండల బీజేపీ అధ్యక్షుడు దూడపాక భరత్ కుమార్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతి నాగభూషణం, తుకారాం, పుట్టకుమార్ పాల్గొన్నారు.

వినియోగదారులకు అవగాహన

పాతమంచిర్యాల: జిల్లా కేంద్రంలోని బీఎస్‌ఎన్‌ఎల్ కార్యాలయంలో కస్టమర్ సర్వీస్ మాసంలో భాగంగా వినియోగదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బీఎస్‌ఎన్‌ఎల్ డివిజనల్ ఇంజనీర్ కొండల్ రావు మాట్లాడుతూ వినియోగదారులు ఎదుర్కొంటున్న నెట్‌వర్క్ సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎస్‌డీఈ రవికుమార్, చంద్రమౌళి, సురేందర్, జేటీవోలు రాజేశం, తిరుపతి, రాజేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

రామదండు ర్యాలీ

జన్నారం: హనుమాన్ జయంతి పురస్కరించుకుని శుక్రవారం మండలంలో బీజేపీ హిందూ జాగరణ ఆధ్వర్యంలో హనుమాన్ దీక్షాపరులు, బీజేపీ నాయకులు బైక్‌ర్యాలీ తీశారు. మండలంలోని కిష్టాపూర్ నుంచి, పొనకల్ మీదుగా పైడిపెల్లి ఆంజనేయస్వామి ఆలయం వరకు శ్రీనామ స్మరణతో ర్యాలీ తీశారు. బీజేపీ నిర్మల్ అధ్యక్షుడు రితీశ్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు వీరహనుమాన్ విజయయాత్ర

మంచిర్యాలఅర్బన్: విశ్వహిందు పరిషత్, భజరంగదళ్ ఆధ్వర్యంలో శనివారం మంచిర్యాలలో వీర హనుమాన్ విజయయాత్ర నిర్వహిస్తున్నట్లు వీహెచ్‌పీ జిల్లా కార్యదర్శి రమేశ్ తెలిపారు. సాయంత్రం 4గంటలకు ఐబీ చౌరస్తా నుంచి వీరహనుమాన్ విజయయాత్ర ప్రారంభమవుతుందన్నారు.

మారిన వ్యవసాయ అధికారుల ఫోన్ నంబర్లు

సాక్షి ఎఫెక్ట్..

మంచిర్యాలఅగ్రికల్చర్: 'పనిచేయని వ్యవసాయ అధికారుల ఫోన్ నంబర్లు' శీర్షికన సాక్షిలో శుక్రవారం ప్రచురితమైన కథనానికి జిల్లా వ్యవసాయ అధికారులు స్పందించారు. మారిన అధికారుల నంబర్లను శుక్రవారం మీడియాకు విడుదల చేశారు. జిల్లా వ్యవసాయ అధికారి సెల్ నంబర్‌తోపాటు మూడు డివిజన్ల ఏడీఏ, వ్యవసాయ కార్యాలయం టెక్నికల్ ఏవో ముగ్గురు, 18 మండలాల వ్యవసాయ అధికారుల సెల్‌నంబర్లను మీడియాకు తెలియజేశారు.

అధికారి	సెల్‌నంబర్
జిల్లా వ్యవసాయ అధికారి(డీఏవో)	89777 50735
ఏడీఏలు	
బెల్లంపల్లి	89777 50745
భీమిని	89777 50749
చెన్నూర్	89777 50760
మంచిర్యాల	89777 50778
పీఏ టు ఏడీఏ మంచిర్యాల	89777 50779
ఏడీఏ టెక్నికల్	89777 50736
ఏవో టెక్నికల్	
జిల్లా వ్యవసాయ కార్యాలయం	89777 50737
జిల్లా వ్యవసాయ కార్యాలయం	89777 50738
జిల్లా వ్యవసాయ కార్యాలయం	89777 50744
ఎంఏవోలు	
బెల్లంపల్లి	89777 50746

కాసిపేట	89777 50747
తాండూర్	89777 50748
భీమిని	89777 50756
కన్నెపల్లి	89777 50757
నెన్నెల	89777 50758
వేమనపల్లి	89777 50759
భీమారం	89777 50761
చెన్నూర్	89777 50762
జైపూర్	89777 50763
కోటపల్లి	89777 50764
మందమర్రి	89777 50765
దండేపల్లి	89777 50780
హాజీపూర్	89777 50781
జన్నారం	89777 50782
లక్సెట్టిపేట	89777 50783
మంచిర్యాల, నస్పూర్	89777 50784

'సూపర్ స్పెషాలిటీ' పనుల పరిశీలన



పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు

మంచిర్యాలటౌన్: మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని ఐబీ చౌరస్తాలో నిర్మిస్తున్న మాతా శిశు, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులతో పాటు, చౌరస్తాలో అంబేడ్కర్ విగ్రహ పనులను శుక్రవారం ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు పరిశీలించారు. అంబేడ్కర్ జయంతిని నూతనంగా ఏర్పాటు చేయనున్న అంబేడ్కర్ విగ్రహం వద్ద నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. సూపర్ స్పెషాలిటీ పనులను అనుకున్న గడువులోపు పూర్తి చేస్తామని తెలిపారు.

పని చేయని వెబ్‌సైట్

మంచిర్యాలఅగ్రికల్చర్: మీ సేవా కేంద్రాలలో కుల, ఆధాయ ధ్రువీకరణ పత్రాల కోసం అర్జీదారులు దరఖాస్తు చేసుకోగా వెబ్ సైట్ మొరాయిస్తుండడంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నెల 9 నుంచి సైట్ పనిచేయకపోవడంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ కుల ధ్రువీకరణ పత్రాల కోసం మీసేవ, తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. రాజీవ్ యువ వికాసం కోసం దరఖాస్తులు చేసుకోవడానికి ఈనెల 14వ తేదీ గడువు ముగుస్తుండగా 12, 13, 14 తేదీల్లో వరుసగా సెలవులు ఉండడంతో ఆందోళన చెందుతున్నారు.

చెడువ్యసనాలకు దూరంగా ఉండాలి

కోటపల్లి: యువత, గ్రామస్తులు చెడువ్యసనాలకు దూరంగా ఉండాలని ఎస్సై రాజేందర్ అన్నారు. శుక్రవారం రొయ్యలపల్లి గ్రామంలో పోలీస్ కళాజాత కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులకు మత్తుపదార్థాలు, గంజాయి, డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.

మంచిర్యాలరూరల్(హాజీపూర్): హాజీపూర్ మండలం దొనబండ గ్రామంలో శుక్రవారం పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో పోలీసులు కళాజాత ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఎస్సై స్వరూప్‌రాజ్ మాట్లాడుతూ సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలన్నారు.

గుండెపోటుతో జర్నలిస్టు మృతి

నెన్నెల: మండల కేంద్రానికి చెందిన ఓ పత్రిక విలేకరి రేణికుంట్ల వెంకటేశ్వర్లు (49) శుక్రవారం గుండెపోటుతో మృతిచెందారు. ఉదయం ఆరు గంటలకు ఎడమ చేయి లాగుతుందని, చాతీలో నొప్పిగా ఉందని భార్య మాధవికి చెప్పాడు. ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలోనే మృతి చెందాడు.

ఆవోపా అధ్యక్షుడిగా కిరణ్

లక్సెట్టిపేట: లక్సెట్టిపేట, దండెపల్లి, హాజీపూర్ మూడు మండలాల ఆవోపా అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన కొత్త కిరణ్ నియామకమైనట్లు జిల్లా అధ్యక్షుడు వజ్జల రాజమౌళి తెలిపారు. స్థానిక వాసవిమాత ఆలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

సంక్షిప్త వార్తలు

సిరిపురం శ్రీనివాస్, శ్రీహరి, వెంకటేశ్వర్లు, సుదర్శన్, సత్తయ్య, భీమన్న పాల్గొన్నారు.

మహాసభలు విజయవంతం చేయాలి

పాతమంచిర్యాల: మందమర్రిలో ఈ నెల 13న నిర్వహించే తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం మూడో మహాసభలను విజయవంతం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జాడి పోశం అన్నారు. కార్మికుల అడ్డా వద్ద మహాసభపోస్టర్ ఆవిష్కరించారు. పట్టణ అధ్యక్షుడు సుమన్, కార్యదర్శి ఏసేపు, ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, కోశాధికారి స్వామి పాల్గొన్నారు.

ల్యాప్‌ట్యాప్, ప్రొజెక్టర్ అందజేత

జన్నారం: మండలంలోని కిష్టాపూర్ ప్రాథమిక పాఠశాలకు దిక్సూచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అమెరికాలో నివాసముంటున్న నోముల రంజిత్ ల్యాప్‌ట్యాప్, ప్రొజెక్టర్‌ను విరాళంగా అందజేశారు. హెచ్‌ఎం సుధాకర్, ఉపాధ్యాయులు రామటెంకి శ్రీనివాస్, లక్ష్మయ్య విద్యార్థులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

నెన్నెల: మండలంలోని గంగారాం గ్రామంలో జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా సమత సైనిక్‌దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దుర్గం సిద్దార్థ రామ్మూర్తి, నేతకాని మహర్ సేవా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జాడి రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు.

శ్రీరాంపూర్: ఆర్కే 8 డిస్పెన్సరీలో సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదానం నిర్వహించారు. జీఎం శ్రీనివాస్ చేతుల మీదుగా రక్తదానం చేసిన ఉద్యోగులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.

దాతల విరాళాలు

బెల్లంపల్లి: బెల్లంపల్లి మున్సిపాలిటీ 2, 16 వార్డుల పరిధిలో కొత్తగా అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు దాతలు విరాళాలు అందజేశారు. బూడిది గోవర్ధన్ ఓదేశ్ దంపతులు రూ.7,121, బొడ్డు ప్రవీణ్, గైని శశికుమార్ రూ.1,016ల చొప్పున అందజేశారు.

గోవింద క్షేత్రంలో ఘనంగా వార్షికోత్సవం

మంచిర్యాలరూరల్(హాజీపూర్): హాజీపూర్ మండలం గుడిపేట గోవింద క్షేత్రం ఆవరణలో ఏర్పాటు చేసిన 60 అడుగుల ఆంజనేయస్వామి విగ్రహ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విగ్రహదాతలు దుమ్మని లావణ్య -వెంకటేశ్ దంపతులు, బెటాలియన్ కమాండెంట్ పి.పద్మ-వెంకటరాములు దంపతులతో పాటు బెటాలియన్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా శివలింగ ప్రతిష్ఠాపన

రామకృష్ణాపూర్: పట్టణంలోని షిరిడీ సాయిబాబా ఆలయంలో శుక్రవారం కాశీ విశ్వనాథ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపనను ఘనంగా నిర్వహించారు. శివపార్వతుల కల్యాణ మహోత్సవం నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వైభవోపేతంగా ఉత్తర నక్షత్రపూజ

దండేపల్లి: మండలంలోని గూడెం శ్రీఅభినవ శబరిమలై శ్రీఅయ్యప్పస్వామి ఆలయంలో స్వామివారి జన్మనక్షత్రమైన ఉత్తర నక్షత్ర పూజలను శుక్రవారం వైభవోపేతంగా నిర్వహించారు. స్వామివారి మూల విరాట్టుకు పంచామృత అభిషేకాలు, పుష్పాభిషేకం పూజలను గురుస్వామి చక్రవర్తుల పురుషోత్తమాచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఉత్తర నక్షత్ర కవచ పారాయణం కార్యక్రమాలు నిర్వహించారు.

ఆర్‌ఎంపీ, పీఎంపీ వైస్‌ప్రెసిడెంట్‌గా కుమార్

మంచిర్యాలటౌన్: పట్టణంలో శుక్రవారం ఆర్‌ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ సమావేశాన్ని నిర్వహించి, ఎన్టీఆర్‌నగర్‌కు చెందిన ఆర్‌ఎంపీగా పనిచేస్తున్న ములుకాల కుమార్‌ను పట్టణ ఆర్‌ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ వైస్‌ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

రోడ్డు విస్తరించాలి..

రామకృష్ణాపూర్: పట్టణంలోని విఠల్‌నగర్ చెక్‌పోస్ట్ నుంచి నూతనంగా నిర్మించిన క్యాతనపల్లి రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి వరకు రోడ్డు విస్తరించాలని బీజేపీ నాయకులు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ రాజును కలిసి వినతిపత్రం అందించారు.

ఘనంగా పోషణ పక్షోత్సవాలు



చెన్నూర్: ప్రతిజ్ఞ చేయిస్తున్న సీడీపీవో

చెన్నూర్: చెన్నూర్ ఎనగుట్ట (ఎమ్మెల్యే) కాలనీలో శుక్రవారం పోషణ పక్షోత్సవాలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో సీడీపీవో మనోరమ, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

మంచిర్యాలటౌన్: పట్టణంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం పోషణ పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్కలవాడ 2 అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం, చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మెప్మా ఆర్పీ జ్యోతి, సునీత, అంగన్‌వాడీ టీచర్ సురేఖ, ఆయా గౌరీ, విజయ, నాగమణి, మౌనిక పాల్గొన్నారు.

తీరిన తాగునీటి కష్టాలు

వేమనపల్లి: మండలంలోని బద్దెంపల్లి గ్రామంలో తాగునీటి కష్టాలు తీరాయి. గ్రామంలో ఆరు నెలలుగా తాగునీటికి ఇబ్బందులు పడుతుండగా స్థానికులు, మండల మాజీ జెడ్పీటీసీ సంతోష్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షాబీర్ ఆలీ దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే వినోద్ సహకారంతో రూ.4 లక్షల నిధులు కేటాయించారు. గ్రామంలో తాగునీటి బోర్‌వెల్‌కు రెండు మోటార్లను అమర్చి నీటి సమస్య తీర్చారు. రమేశ్ గౌడ్, బాపు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

జన్నారం: మండల కేంద్రంలో పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం చలివేంద్రాన్ని ఎస్సై రాజవర్ధన్ ప్రారంభించారు. ఎస్సై మాట్లాడుతూ వేసవిలో ప్రయాణికులు, దూర ప్రాంతాల నుంచి వచ్చే వారి దాహం తీర్చడానికి నీటిని అందించడం అభినందనీయమన్నారు.